ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 Global

https://epaper.eyyaltynews.in/

బుధవారం 16 సెప్టెంబర్ 2026

## అసెంబ్లీకి 'బ్రేక్'...18న మళ్లీ 'టేక్'..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 16:**



తెలంగాణ శాసనసభ ఎల్లుండి 18కు వాయిదా పడింది. శుక్రవారం ఉదయం 10 గంటలకు సభ మళ్లీ షురూ అవుతుందని స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు. సెప్టెంబర్ 17 సందర్భంగా గురువారం సెలవు కావడంతో సభకు బ్రేక్ పడింది. ఇవాళ 22ఏ భూముల అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి సుదీర్ఘంగా మాట్లాడారు. సీఎం స్పీచ్ తర్వాత స్పీకర్ 15 నిమిషాలు సభను వాయిదా వేశారు. తిరిగి ప్రారంభమైన అనంతరం ఓ సభ్యుడికి మాట్లాడే ఛాన్స్ ఇచ్చి, ఆపై శుక్రవారానికి సభను వాయిదా వేశారు. శుక్ర, శనివారాల్లోనూ సమావేశాలు కొనసాగే అవకాశం ఉంది. శుక్రవారం 'ఎల్‌నినో' ప్రభావం, దాని పరిణామాలపై అసెంబ్లీలో చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.




ఓటుకు నోటు.. సుప్రీంలో మళ్లీ హీట్..!




మోడీ భాయ్ దోస్త్ ల్యాండ్..లొల్లి క్లోజ్..!





సముద్రంలో పాక్ కమీనా గిరి..! ?
భారత నౌకను ఢీకొట్టిన హునాయిన్..




యవ్వనం కోసం ముసల్దాని ఆశ..
బ్యూటీ పార్లర్ రూ.4 కోట్లకు నామం!

# నిజాం గుండెల్లో.. బాంబు..!



ఫ్రీడం ఫైటర్
కొత్మీర్ ప్రేమ్ రాజ్ యాదవ్

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 16:** బ్రిటీషోళ్ల పాలన పోయింది.. దేశానికి ఆజాదీ వచ్చింది. కానీ హైదరాబాద్ సంస్థానంలో మాత్రం నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పాలనలో ప్రజలకు స్వేచ్ఛ దక్కలేదు. దాంతో "ఆజాదీ కావాలి.. నిజాం పాలన పోవాలి" అంటూ ఎందరో పోరాట యోధులు ఉద్యమించారు. ఆ సమరయోధుల్లో కాచిగూడ నింబోలిఅడ్డకు చెందిన కొత్మీర్ ప్రేమ్‌రాజ్ యాదవ్ ది ప్రత్యేక ముద్ర. రేపు సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా 'ఇయ్యాల్టి' న్యూస్ స్పెషల్ స్టోరీ

- నింబోలిఅడ్డ నుంచి నిజాం వ్యతిరేక సమరానికి..!
- స్వేచ్ఛ కోసం జైలు.. పోరాటానికి తామ్రపత్రం!
- 1937లో సివిల్ లిబర్టీస్ మూవ్‌మెంట్‌లో కీలక పాత్ర..
- పోరాటానికి శిక్ష.. రెండేళ్ల కఠిన కారాగారవాసం..
- 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో ఆరు నెలలు జైలు..
- కాంగ్రెస్ కిసాన్ దళ్ కెప్టెన్‌గా..
- రజాకార్ల దురాగతాలకు వ్యతిరేకంగా పోరాటం.
- నాందేడ్ ఉమర్‌ఖేడ్‌లో నిజాం బ్యాంకు దోపిడీ..
- తాత పోరాటం.. మనవడి సేవల బాట!
- ఇదే కొత్మీర్ కుటుంబం పోరాట వారసత్వం!
- రేపు తెలంగాణ విమోచన దినోత్సవం
- అందరి యాదిలో దివంగత కొత్మీర్ ప్రేమ్ రాజ్ యాదవ్ !



హైదరాబాద్ పర్యటనకు వచ్చిన అప్పటి రాష్ట్రపతి శంకర్‌దయాళ్ శర్మతో...

### తాతను తలుచుకుంటూ.. సేవా కార్యక్రమాలు!

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి ఏటా తన తాత కొత్మీర్ ప్రేమ్‌రాజ్ యాదవ్ జ్ఞాపకార్థం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చంద్రకాంత్ యాదవ్ తెలిపారు."తాత చేసిన పోరాటం మా కుటుంబానికి గర్వకారణం.. ఆయన సేవా స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే మా లక్ష్యం" అని చంద్రకాంత్ యాదవ్ చెప్పాడు.



కొత్మీర్ చంద్రకాంత్ యాదవ్,
బీజేపీ నేత

**వందేమాతరం అంటే అరెస్ట్.. పోరాటం అంటే జైలు!**

1917 డిసెంబర్ 23న అంబర్ పేట నింబోలిఅడ్డలో జన్మించిన ప్రేమ్‌రాజ్ యాదవ్ చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలోకి అడుగుపెట్టారు. 1930లో ఉస్మానియా యూనివర్సిటీలో వందేమాతరం ఆలపించినందుకు అరెస్టయ్యారు. కాంగ్రెస్ సత్యాగ్రహిగా, ఆర్యసమాజ్ కార్యకర్తగా ప్రజా హక్కుల కోసం పోరాడారు.

**నిజాంపై బాంబు.. హైదరాబాద్‌లో దుమారం!**

1947 డిసెంబర్ 4. నిజాం వ్యతిరేక ఉద్యమంలో మరో సంచలన ఘట్టం. అప్పటి ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్‌పై జరిగిన బాంబు దాడి ఘటనలో ప్రేమ్‌రాజ్ యాదవ్ పాల్గొని అరెస్టయ్యారు. సైనిక చర్య అనంతరం జైలు నుంచి విడుదలయ్యారు.

**పోరాటానికి గుర్తింపు.. చేతికొచ్చిన తామ్రపత్రం!**

దేశ స్వాతంత్ర్యం, నిజాం వ్యతిరేక ఉద్యమంలో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం స్వాతంత్ర్య సమరయోధులకు అందించే తామ్రపత్రంతో సన్మానించింది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ చేతుల మీదుగా ఈ గౌరవం అందుకున్నట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

**పోరాటం ఆగలేదు.. సేవల బాట పట్టారు!**

1955లో జి. వెంకటస్వామితో కలిసి గుడిసె వాసుల సంఘాన్ని స్థాపించి, వారికి గూడు కల్పించేందుకు కృషి చేశారు. 1955--1964 మధ్య సర్వోదయ మండలిలో పనిచేశారు. దక్షిణ భారత హిందీ ప్రచార సభలో స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా, ఆంధ్ర సారస్వత పరిషత్ ప్రతినిధి సభ్యుడిగా సేవలందించారు. 1989 నుంచి సామాజిక న్యాయ కేంద్రం ఉపాధ్యక్షుడిగా పనిచేస్తూ మండల్ కమిషన్ ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించారు.

**తాత జ్ఞాపకాలు.. మనవడి సేవలు!**

ప్రేమ్‌రాజ్ పోరాట స్ఫూర్తితో చంద్రకాంత్ యాదవ్‌కొత్మీర్ ప్రేమ్‌రాజ్ యాదవ్ వారసత్వాన్ని కుటుంబం ఇప్పటికీ కొనసాగిస్తోంది. ఆయన కుమారుడు దివంగత కొత్మీర్ సురేష్ యాదవ్ అంబర్‌పేటలో 'యాదవ్ రాఖీ వాలా'గా సుపరిచితులు. సురేష్ యాదవ్ కుమారుడు కొత్మీర్ చంద్రకాంత్ యాదవ్ ప్రస్తుతం బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్నారు.

## పోరాటం మా వారసత్వం.. బీజేపీ ప్రచారం బోగస్ అంటున్న కామ్రేడ్లు..!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 16:**



అంబర్‌పేట్‌లో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవం సందర్భంగా కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జోరుగా సాగింది. రేపు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సభను జయప్రదం చేయాలంటూ ఏరియా అంతా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యుడు మహేందర్ మాట్లాడుతూ.. భూమి, భుక్తి, వెట్టి విముక్తి కోసం కమ్యూనిస్టులు సాగించిన పోరాటమే వీర తెలంగాణ ఉద్యమమన్నారు. పోరాటంతో సంబంధం లేని వారు ఇప్పుడు పోస్టర్లు వేసుకుని క్రెడిట్ కొట్టేయడం సరికాదన్నారు. 4 వేల గ్రామాలకు విముక్తి కల్పించి, 11 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత కమ్యూనిస్టులదేనని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాములు, సోమయ్య, ఏసు, శ్రీనివాసు, లక్ష్మణ్, పరశురాములు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానంలో సేవా జల్వా.. గల్లీ గల్లీలో దూసరి సందడి!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 16:**



నల్లకుంట డివిజన్ తిలక్‌నగర్‌లో ఎంజాయ్ కేఫ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జోరుగా జరిగింది. కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ హాజరై అన్నదానంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెసిడెంట్ మేడి ప్రసాద్‌తో పాటు విజయేందర్, మూర్తి, శంకర్, తిరుపతి, నరేందర్, శేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సేవా కార్యక్రమాలతో ప్రజలకు అండగా నిలవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.



## ధరణి దందా..22ఏ పంచాయితీ.. అసెంబ్లీలో సీఎం రేవంత్ ఫైర్..!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 16:**

అసెంబ్లీలో ధరణి, 22ఏ భూములపై సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. 2010లోనే ఒడిశాలో ధరణి ప్రారంభమైందని, అయినా కేసీఆర్ తానే తెచ్చానని చెప్పుకున్నారని ఆరోపించారు. ధరణి పేరుతో భూదందాలకు తెరలేపారని విమర్శించారు. భూదాన్, అసైన్డ్ భూముల ఆక్రమణలనుకూడా బయటపెడతామని తెలిపారు. నిషేధిత జాబితాలో అటవీ, అసైన్డ్, దేవాదాయ భూములు ఉండాల్సిందేనన్నారు. ప్రైవేట్ వ్యక్తుల 3.77 లక్షల ఎకరాల భూములపైనే అసలు పంచాయితీ ఉందని చెప్పారు. 22ఏ చట్టం ఉమ్మడి ఏపీలో 1999లోనే వచ్చిందని, అయితే ఏ భూములను నిషేధిత జాబితాలో చేర్చాలనే స్పష్టత అప్పట్లో లేదన్నారు. 2025 రికార్డులను సెట్ చేసి సమస్యల పరిష్కారానికి భూభారతి తెచ్చామని సీఎం తెలిపారు.

## 22ఏ పంచాయితీ.. సీఎం మాటలన్నీ 'డైవర్షన్' అంటూ హరీశ్ ఫైర్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 16:**



22ఏ భూములపై సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో చేసిన ప్రసంగం పచ్చి అబద్ధాలమయమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆరోపించారు. బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు. 22ఏ సమస్య ఎవరి హయాంలో వచ్చిందో తేల్చేందుకు సీఎం లేదా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చర్చకు రావాలని సవాల్ విసిరారు. తమదే తప్పని నిరూపిస్తే ముక్కు నేలకు రాస్తానన్నారు. ఆరు గ్యారెంటీలపై ప్రశ్నిస్తే తమను పక్కా ప్లాన్‌తో సభ నుంచి సస్పెండ్ చేశారని ఆరోపించారు. తాము సభలో ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వ స్కామ్‌లు బయటపడతాయనే భయంతోనే బయటకు పంపారని విమర్శించారు. ప్రతిపక్షం లేకుండా ప్రజా సమస్యలపై చర్చ నుంచి ప్రభుత్వం తప్పించుకుంటోందన్నారు.

## పరీక్షల టెన్షన్.. దసరా హాలిడేస్ ఫిక్స్!




**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 16:**

తెలంగాణ స్కూళ్లలో పిల్లలకి పరీక్షల సీన్.. దసరా సెలవుల గ్రీన్ సిగ్నల్ పడింది.. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు అక్టోబర్ 1 నుంచి 9 వరకు ఎస్ఏ-1 పరీక్షలు జరగనున్నాయి. ఆ వెంటనే అక్టోబర్ 10 నుంచి 22 వరకు దసరా సెలవులు ఇవ్వనున్నారు. 1--5 తరగతులకు ఉదయం 9:30--12, 6, 8 తరగతులకు 9:15--12, 7వ తరగతికి మధ్యాహ్నం 1:15--4, 9వ తరగతికి 1:15--4:15, 10వ తరగతికి 9:15--12:15 వరకు పరీక్షలు ఉంటాయి. సబ్జెక్టుల వారీ పూర్తి టైమ్‌టేబుల్ అందుబాటులోకి రావడంతో పిల్లలు, టీచర్లు ఇప్పట్నుంచే ప్రిపరేషన్ షురూ చేయాలంటోంది విద్యాశాఖ.

## నాలా జాప్యం..జోనల్ కమిషనర్‌కు ఫిర్యాదు.. వారం పది రోజుల్లో పనులు షురూ!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 16:**



బాగ్ అంబర్‌పేట్ డివిజన్ సమస్యలపై మాజీ కార్పొరేటర్ పద్మా వెంకట్‌రెడ్డి యాక్షన్‌లోకి దిగారు. ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ మంగతాయారును కలిసి వినతిపత్రం అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని మోహినీ చెరువు నుంచి మల్లికార్జున్‌నగర్ వరకు నాలా విస్తరణ పనులు మంజూరై మూడు నెలలు గడిచినా గ్రౌండ్‌లో పనులు మొదలు కాలేదని దృష్టికి తీసుకెళ్లారు. వర్షాకాలంలో జనం ఇబ్బందులు పడకుండా పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. స్పందించిన కమిషనర్.. వారం పది రోజుల్లో నాలా నిర్మాణంతో పాటు రోడ్డు మరమ్మతులు కూడా షురూ చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, మిరియాల శ్రీనివాస్, సాయన్న, సంతోష్‌రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి గుట్టపై కాలేరు ఫ్యామిలీ.. మణికాంత్ బర్త్‌డే స్పెషల్ పూజలు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 16:**



ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తనయుడు మణికాంత్ జన్మదినం సందర్భంగా కాలేరు కుటుంబం యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి వెళ్లింది. ఎమ్మెల్యే వెంకటేశ్, సతీమణి కాలేరు పద్మ, కుమారుడు మణికాంత్ తో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో కుటుంబ సభ్యులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. కుమారుడి జన్మదినం సందర్భంగా స్వామివారి ఆశీస్సులు తీసుకోవడంతో కాలేరు కుటుంబంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

# మార్కెట్ మళ్లీ మస్త్...లాభాల్లో సూచీలు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 16



:రెండు రోజుల నష్టాల తర్వాత దేశీ స్టాక్ మార్కెట్లు బుధవారం మళ్లీ ట్రాక్‌లోకి వచ్చాయి. ఎఫ్ఎంసీజీ, రియల్టీ, ప్రభుత్వ బ్యాంకుల షేర్లలో కొనుగోళ్ల జోరుతో సూచీలు లాభాల్లో క్లోజయ్యాయి. అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల నిర్ణయానికి ముందు క్రూడ్ ఆయిల్ ధరలు దిగిరావడం కూడా మదుపర్ల సెంటిమెంట్‌కు బలమిచ్చింది. సెన్సెక్స్ 332.63 పాయింట్లు పెరిగి 74,336.45 వద్ద, నిఫ్టీ 99 పాయింట్లు లాభపడి 23,217.60 వద్ద సెటిల్ అయ్యాయి. అయితే మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌లో పెద్దగా జోష్ కనిపించలేదు. నిఫ్టీకి 23,300--23,400 వద్ద రెసిస్టెన్స్ ఉండగా, 23,100--23,070 కీలక సపోర్ట్‌గా నిపుణులు చెబుతున్నారు. ఇక అందరి చూపు అమెరికా ఫెడ్ నిర్ణయంపైనే!



## అన్నదాతలకు డిజిటల్ దారి.. ఆకలికి 'అన్నదానం స్పాట్స్'!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 16:

గణపయ్య వచ్చిండంటే.. భాగ్యనగరం భక్తి మజాలో మునిగిపోతది.. వీధివీధినా గణనాథుల కొలువు.. పూజలు, ప్రసాదాలు, అన్నదానాలతో పండుగ సందడి షురూ కాగా.. ఈ తొమ్మిది రోజుల్లో ముఖ్యంగా బ్యాచిలర్లు, హాస్టల్ స్టూడెంట్లు, తక్కువ జీతాలతో పనిచేసే ఉద్యోగులకు అన్నదానం పెద్ద ఆసరా.కానీ "అన్నదానం ఎక్కడ? టైమ్ ఎంత?" అనేదే అసలు ప్రాబ్లమ్. దీనికి టెక్నాలజీతో చెక్ పెట్టేందుకు »Annadhanam Spotsµ అనే ఉచిత వెబ్‌సైట్ అందుబాటులోకి వచ్చింది. ఏ ఏరియాలో, ఏ టైమ్‌కు అన్నదానం జరుగుతుందో.. మెనూ ఏందో తెలుసుకోవచ్చు. గూగుల్ మ్యాప్స్ లొకేషన్ కూడా ఈజీగా దొరుకుతుంది. లాగిన్, సైనప్ లేకుండానే వివరాలు యాడ్ చేసే సదుపాయం ఉంది.

## ఓటుకు నోటు.. సుప్రీంలో మళ్లీ హీట్..!


ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 16:



ఓటుకు నోటు కేసు.. మళ్లీ సుప్రీం కోర్టు దర్బార్‌కు వచ్చింది.. సీఎం రేవంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దాఖలు చేసిన పిటిషన్లపై బుధవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. తమపై ఏసీబీ నమోదు చేసిన కేసు చట్టబద్ధం కాదంటూ పిటిషనర్లు వాదించారు. ఈ వ్యవహారం ఎన్నికల నిబంధనల పరిధిలోనిదని, ఏసీబీకి దర్యాప్తు అధికారం లేదని వారి తరఫు న్యాయవాదులు పేర్కొన్నారు. గత ధర్మాసనంలోని న్యాయమూర్తి పదవీ విరమణ చేయడంతో కొత్త బెంచ్ నుంచి విచారణ కొనసాగింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. తుది విచారణ తేదీని త్వరలో ఖరారు చేస్తామని తెలిపింది.

## మోడీ భాయ్ దోస్త్ ల్యాండ్..లొల్లి క్లోజ్..!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 16:



మన ప్రధాని మోడీ చిన్ననాటి దోస్త్ అస్గర్ అలీ వోరా భాయ్ భూమి పంచాయితీ సీదా క్లియర్ అయిపోయింది.. భయందర్ ఈస్ట్‌లో తన 1989 నాటి ల్యాండ్‌ను బిల్డర్లు కబ్జా చేశారని, మోడీ భాయ్‌ని కలిసి గోడు చెప్పుకున్న కొద్ది రోజులకే సీన్ మొత్తం రివర్స్ అయింది. మహారాష్ట్ర సీఎం సెక్రటరీ మీటింగ్‌లో బీజేపీ ఎమ్మెల్యే నరేంద్ర మెహతా సరెండర్ అయ్యారు. ఆ ల్యాండ్ పర్మిషన్లు రద్దు చేసుకుంటూ, వోరా భాయ్‌పై పెట్టిన పోలీస్ కేస్ కూడా వాపస్ తీసుకున్నారు. పీఎం ఎంట్రీతో పదిహేనేళ్ల ఖిచిడీ మ్యాటర్ చటాచట్ ఫినిష్ అయిపోయింది..



## 22A ల్యాండ్ పంచాయితీ.. రేవంత్ భాయ్ ఫినిషింగ్ టచ్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 16:

అసెంబ్లీల మన సీఎం రేవంత్ సారు 22A ల్యాండ్స్ లెఫ్డాపై కడక్ క్లారిటీ ఇచ్చేసిండు. 12 రకాల భూముల లోచాలను చటాచట్ ఖతం చేస్తామన్నారు. హెచ్ఎండీఏ,డీటీసీపీ లేఅవుట్లల పెండింగ్ రిజిస్ట్రేషన్లు ఒక్క హఫ్తాలో ఫినిష్ అయిపోతాయ్. నోటీస్ లేకుండా పర్సనల్ ప్రాపర్టీస్ 22ఏ లో వేస్తే... మన కలెక్టర్లు, ఆర్డీవోలు సీదా తీసేస్తారు. GO 58, 59, 166 ల రెగ్యులరైజ్ అయిన ల్యాండ్స్, ఆక్షన్ భూములు కూడా బ్లాక్‌లిస్ట్ నుంచి అవుట్.. యూఎల్ సీ సీలింగ్ ఏరియాలకు కూడా కొత్త పాలసీ లాంచ్ కాబోతుంది. దొంగ ధరణితో కేసీఆర్, సోమేష్ కుమార్‌లు దోపిడీకి స్కెచ్ వేశారని ఫైర్ అయ్యారు. అసలు మ్యాటర్ 3.73 లాక్స్ ప్రైవేట్ ఎకరాలదే అని, పబ్లిక్ కోసం క్లియర్ లిస్ట్ ఆల్రెడీ ఓపెన్ చేసామని చెప్పారు. ఇక ల్యాండ్ మ్యాటర్ల కామ్ జల్దీ, కిచిడీ ఖతం!

## తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్.. తమిళ తంబీ చెల్లకుమార్‌కే సీన్ సెట్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 16



:ఏఐసీసీ అధిష్ఠానం మన తెలంగాణ కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జ్‌ను దింపేందుకు కడక్ ప్లాన్ వేసింది. ప్రెజెంట్ ఉన్న మీనాక్షి నటరాజన్ మేడమ్ చదువు కోసమని లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు పదినెలలు కట్ అవుతుండటంతో... తమిళనాడు సీనియర్ నేత, మాజీ ఎంపీ డాక్టర్ ఎ. చెల్లకుమార్‌కు గాంధీ భవన్ చార్జ్ అప్పజెప్పే చాన్స్ ఫుల్లుగా ఉంది. ఈయనేం చిన్న ఖిలాడీ కాదు.. 1991, 1996 అసెంబ్లీల్లో ఎమ్మెల్యేగా, 2019లో కృష్ణగిరి ఎంపీగా గెలిచిన తోపు పొలిటీషియన్. గోవా ఇన్‌చార్జ్‌గా వర్క్ చేసి కేడర్‌తో దిల్ ఖుష్‌గా ఉండే సౌమ్యుడైన భాయ్.. స్టేట్‌లో కాంగ్రెస్ సర్కార్ నడుస్తున్న వేళ... గవర్నమెంట్, పార్టీ మధ్య గ్యాప్ లేకుండా కామ్ జల్దీ నడిపించేందుకే హైకమాండ్ ఈ మాస్టర్ స్కెచ్ వేసింది..



## కాపురం చేయడం లేదని... పెళ్లాం ముక్కు కోరికేసిండు

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 16:

మంచిర్యాల కోటపల్లిల ఒక లొల్లి చూస్తే మైండ్ బ్లాక్ అయిపోతది..ఎనిమిదేళ్ల పెళ్లి తర్వాత మణి చందర్ అనే తోపు గాడు కోపంతో కట్ అయి పుట్టింటికొచ్చిన భార్య మమతపై జుల్మ్ చేసిండు. కాపురానికి రావాలని అత్తగారింటికొచ్చి కిచిడీ చేసిండు. అడ్డు వచ్చిన మామ నారాయణ తలపైన లకడీతో కొట్టి పచ్చడి చేసిండు. తండ్రిని కాపాడబోయిన భార్యపై సైకోలా పడి ముక్కును పళ్లతో కొరికేసి భయంకరంగా తెంపేసిండు..ఆమె నొప్పితో రోదిస్తున్నా దిల్ లేకుండా పరారయ్యాడు. లోకల్ జనాలు హాస్పిటల్ కి షిఫ్ట్ చేశారు. బాధితుల కంప్లైంట్‌తో కోటపల్లి పోలీసులు కేసు బుక్ చేసి ఆ మృగం కోసం సీరియస్‌గా సెర్చ్ చేస్తున్నారు.




## యూపీఐ, ఎండీఆర్ లొల్లిపై సెంటర్ క్లారిటీ..! ట్రంప్ ప్రెజర్ బేకార్ న్యూస్..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 16

అక్టోబర్ 15 నుంచి మర్చెంట్లపై రూ. 2 వేలు దాటితే 0.4శాతం ఎండీఆర్ ఛార్జ్ పడుతుందన్న వార్తపై కేంద్రం ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది.. అమెరికా ప్రెజర్, ట్రంప్‌ను ఖుష్ చేసే ప్లాన్ అంటూ అపోజిషన్ చేసిన కామెంట్స్ మొత్తం బేకార్ న్యూస్ అని కొట్టిపారేసింది. కస్టమర్లు బిల్కుల్ టెన్షన్ పడాల్సిన సీనే లేదని చెప్పింది.ఈ ఛార్జ్ కేవలం నెలకు లక్ష కంటే ఎక్కువ పేమెంట్లు పొందే బిగ్ వ్యాపారులకే. కస్టమర్ జేబు నుంచి ఒక్క పైసా కట్ కాదు.. ఫ్రెండ్స్, ఫ్యామిలీకి పంపే డబ్బులు, కిరాణా షాపుల చిన్న లావాదేవీలు ఎప్పటిలాగే టోటల్ ఫ్రీ..బ్యాంకులు, యూపీఐ యాప్‌లు పబ్లిక్ నుంచి ఏమీ వసూలు చేయొద్దని కడక్ ఆర్డర్స్ ఇచ్చారు. 96శాతం మందికి ఎలాంటి ఫరక్ పడదు, సో చిల్ అవుట్!

## సింగపూర్ టీమ్‌తో రేవంత్ భాయ్ కడక్ భేటీ..! సెమీ కండక్టర్ల దందాతో పాటు ఫ్యూచర్ సిటీకి బిగ్ స్కెచ్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 16:



అసెంబ్లీల మన సీఎం రేవంత్ భాయ్‌ని సింగపూర్ ఇంధన వాణిజ్య కార్యదర్శి అగస్టిన్ లీ టీమ్ స్పెషల్‌గా కలిసింది. తెలంగాణలో సెమీ కండక్టర్ల ఇండస్ట్రీలు పెడతామని సింగపూర్ బృందం దిల్ ఖుష్ న్యూస్ చెప్పింది.. మన భాయ్ కూడా "ఫుల్ సపోర్ట్ ఇస్తాం, పెట్టుబడులు పెట్టి ఫండ్స్ ఇవ్వండి" అని కోరారు.

అట్లే మూసీ రివర్ ఫ్రంట్ మొదటి ఫేజ్‌లో మూసా–ఈసా గాంధీ సరోవరం సంగమం పనులు, నైట్ ఎకానమీ హంగామాను వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీని పక్కా 'నెట్ జీరో' సిటీగా మార్చే ప్లాన్లు చెప్పి సీన్ సెట్ చేశారు. ఇక మన స్టేట్‌లో కామ్ జల్దీ, బిజినెస్ ఫుల్ కతర్నాక్..

## యూపీఐ టాక్స్ భయంతో జనాలు బేజార్.. రూ. 2 వేల పైబడే ఛార్జీపై అపోజిషన్ ఫైర్


ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 16:




మన గవర్నమెంట్ రూ. 2,000 దాటిన యూపీఐ మర్చంట్ పేమెంట్లపై 0.4శాతం ఎండీఆర్ ఛార్జ్ వేసేందుకు రెడీ కావడంతో పార్లమెంట్‌లో లొల్లి మొదలైంది..ఈ డెసిషన్ పక్కా "ప్రజా వ్యతిరేకం", దీనివల్ల పబ్లిక్ అందరి జేబులకు రంధ్రం పడుతుందని ఆర్ఎస్పీ ఎంపీ ఎన్.కె. ప్రేమచంద్రన్‌తో పాటు అపోజిషన్ ఎంపీలు గట్టిగా దుయ్యబట్టారు. ఈ ఇష్యూపై ఆర్థిక వ్యవహారాల స్థాయీ సంఘం చైర్మన్ భర్తృహరి మహతాబ్ రెస్పాండ్ అయ్యారు. కమిటీ మీటింగ్‌లో కొందరు ఎంపీలు ఈ కంప్లైంట్ లేవనెత్తారని, నెక్స్ట్ మీటింగ్‌లో దీనిపై కడక్ డిస్కషన్ పెడతామని చెప్పారు. కస్టమర్లకు పైసా ఛార్జ్ పడదని సర్కార్ చెప్తున్నా, మార్కెట్‌లో మాత్రం టెన్షన్ కంటిన్యూ అవుతోంది..

## ఈపీఎఫ్ లిమిట్ పెంచేసిన సెంటర్..! 51 లక్షల మందికి గుడ్ న్యూస్ !

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 16



:ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ వేతన పరిమితిని రూ.15,000 నుంచి రూ.25,000కు పెంచుతూ కేంద్ర కేబినెట్ బుధవారం కడక్ డెసిషన్ తీసుకుంది. దీంతో ఇప్పటివరకు ఈపీఎఫ్ పరిధిలో లేని దాదాపు 51 లక్షల మంది ఎంప్లాయిస్ సీదా సోషల్ సెక్యూరిటీ నెట్‌లోకి వచ్చేస్తారు..రేపు 17 నుంచి ఈ కొత్త రూల్ రోల్‌అవుట్ కాబోతుంది. రూ15,000 - 25,000 బ్రాకెట్‌లో ఉన్నవారికి ఫ్యూచర్ పొదుపు, పెన్షన్ ప్రాఫిట్స్ బాగా పెరుగుతాయి.ఈ మార్పు వల్ల కేంద్ర ప్రభుత్వంపై సంవత్సరానికి రూ.11,339 కోట్ల దాకా అదనపు బడ్జెట్ భారం పడుతుందని కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. చాన్నాళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ ఆఫర్‌ను ఫైనల్‌గా క్లియర్ చేయడంతో ప్రైవేట్ ఎంప్లాయిస్ దిల్ ఖుష్ అయిపోయారు!

## సముద్రంలో పాక్ కమీనా గిరి..! భారత నౌకను ఢీకొట్టిన హునాయిన్..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 16:



అరేబియా సముద్రంలో గస్తీ తిరుగుతున్న మన నేవీ షిప్‌ను పాకిస్తాన్ నేవీకి చెందిన 'పీఎన్ఎస్ హునాయిన్' కావాలనే అడ్డగించి స్వల్పంగా ఢీకొట్టింది..వార్నింగ్ ఇచ్చినా వినకుండా వేగం పెంచి పాక్ చేసిన ఈ దంగాయీపై భారత విదేశాంగ శాఖ తీవ్రంగా ఫైర్ అయింది. ఢిల్లీలో ఉన్న పాక్ దౌత్యవేత్తను పిలిపించి కడక్ నిరసన వ్యక్తం చేసింది. ఈ ఘటనలో మన యుద్ధనౌకకు, సైనికులకు ఎలాంటి నష్టం జరగలేదు. 1991 అగ్రిమెంట్ ప్రకారం రెండు దేశాల నౌకలు 3 నాటికల్ మైళ్ల (5.6 కి.మీ) డిస్టెన్స్ మెయింటెన్ చేయాల్సి ఉన్నా.. పాక్ రూల్స్ బ్రేక్ చేసి లొల్లికి దిగింది. 2011 తర్వాత మళ్లీ అరేబియా సముద్రంలో ఉద్రిక్తతలు పెంచేలా పాక్ ప్రవర్తించడంతో నేవీ అలెర్ట్ అయింది..

ట్రెండింగ్, క్రైం
ఇయ్యాలి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/

# బిగ్‌బాస్-10 కిర్రాక్ హంగామా.. హౌస్‌లో ఫుల్ ట్విస్ట్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 16:**

బిగ్‌బాస్ సీజన్-10 ఆట జర మస్త్ ఉత్కంఠగా నడుస్తోంది.. ఇప్పటికే ఫస్ట్ వీక్‌లోనే ఇద్దరు గాయబ్ కాగా, 14 మంది కంటెస్టెంట్స్ ఫుల్ హీట్ పెంచేస్తున్నారు. సోమవారం నామినేషన్స్ జంగ్ అయిపోయాక, గణేష్ చతుర్థి స్పెషల్ గిఫ్ట్స్ ఇచ్చి బిగ్‌బాస్ దిల్ ఖుష్ చేశారు.తర్వాత కెప్టెన్సీ రేసు కోసం బెలూన్ స్పెల్లింగ్ టాస్క్ పెడితే.. హోరాహోరీ పోరులో త్రిగుణ్, రోహిత్, రాంప్రసాద్, దేబ్జానీ, షాలిని అవుట్ అయిపోయారు! చివరకు ఝూన్సీ, అమన్ మధ్య ఫైనల్ పంగా మిగిలింది.ఇక అసలు సర్ప్రైజ్ ఏందంటే.. ఎలిమినేట్ అయిన చైత్ర రాయ్, చరణ్‌లలో ఒకరికి రీ-ఎంట్రీ చాన్స్ దక్కింది. ఆడియెన్స్ వోటింగ్ మీదనే ఫిక్స్.. మరి ఎవరికి ఆడియెన్స్ సీదా ఛాన్స్ ఇస్తారో చూడాలి మరి..







## సాక్షి మాలిక్ మెరూన్ డ్రెస్ కిర్రాక్.. పోజ్ తోటి మతి గాయబ్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 16:**

సాక్షి మాలిక్ కొత్త పిక్ చూస్తే మైండ్ బ్లాక్ అవ్వాల్సిందే.. ఆ ముదురు మెరూన్ కటౌట్ హాల్టర్ డ్రెస్‌లో బేజ్ సోఫా పైన వాలిపోయి, ఏం హుందాగా పోజిచ్చిందో గురూ.. దిల్ పక్కా ఖుష్ అయిపోతంది.అమ్మడి స్టైలిష్ ఆకృతి, ఆ చమక్ చూస్తే సీదా నజర్ హటేగానై.. ఎలాంటి హంగామా లేకుండానే సొగసుతోటి పబ్లిక్ మైండ్ కరాబ్ చేస్తోంది. చూసిన భాయ్‌లు అందరూ “సాక్షి లుక్ సాలిడ్, క్రేజ్ అన్ స్టాపబుల్” అని దిల్ సే ఫిక్స్ అయిపోతున్నారు!



## సంయుక్త ఎత్నిక్ చిక్ లుక్.. సిటీ మొత్తం ఫిదా!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 16:**

మన సంయుక్త కొత్త ఫోటోషూట్ చూస్తే మతి పోవాల్సిందే.. పక్కా ఎత్నిక్ చిక్ లుక్‌తోటి సొగసును నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లింది. ఏం రోబ్ గురూ.. అట్లే జరా చూస్తే దిల్ ఖుష్ అయిపోయే చమక్ ఉంది. ఎలాంటి హంగామా లేకుండానే క్లాస్ అండ్ మాస్ అప్పీల్‌తోటి సిటీ కుర్రాళ్ళ మైండ్ బ్లాక్ చేస్తోంది. అమ్మడి రాయల్ ఆకర్షణ చూసి “సంయుక్త లుక్ సాలిడ్, క్రేజ్ అన్‌స్టాపబుల్” అని భాయ్‌లు అందరూ దిల్ సే ఫిక్స్ అయిపోతున్నారు..



## నందమూరి మోక్షజ్ఞ కిర్రాక్ ఎంట్రీ.. నయా పిక్చర్‌తో మైండ్ బ్లాక్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 16:**

నందమూరి అభిమానులు ఎప్పటినుంచో వేయి కళ్లతో వెయిట్ చేస్తున్న మోక్షజ్ఞ ఎంట్రీ న్యూస్ జర గల్లీ గల్లీలో హాట్ టాపిక్‌గా మారేసింది. ‘బింబిసార’ చూపెట్టి ఫేమస్ అయిన డైరెక్టర్ వశిష్ట కాంబోలో, మైత్రీ మూవీ మేకర్స్ ఈ నయా ప్రాజెక్టును సాలిడ్‌గా ప్లాన్ చేస్తున్నారు. కథలో శ్రీలీల హీరోయిన్‌గా సెట్ అయిందనే టాక్ తోటి మైండ్ కరాబ్ అవుతోంది..ఈ పిక్చర్‌లో పునర్జన్మల కథతో 40శాతం పైగా మైండ్ బ్లాక్ వీఎఫ్ఎక్స్ మ్యాజిక్ ఉండబోతుందంట.. అంతకంటే అసలు సీన్ ఏందంటే..

కథను తిప్పేందుకు నటసింహం బాలయ్య కూడా ఈ పిక్చర్‌లో మాస్ ఎంట్రీ ఇస్తున్నారంట. తండ్రి, కొడుకులు ఒకే ఫ్రేమ్‌లో పడితే థియేటర్లలో నందమూరి ఫ్యాన్స్‌కి పక్కా పూనకాలు రావడం ఖాయం..




## ఐబొమ్మ రవికి పైసల పంచాయితీ.. నాంపల్లి కోర్టులో సాలిడ్ ట్విస్ట్!

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 16:**

సినీ పైరసీ కింగ్ ఐబొమ్మ రవి అలియాస్ ఇమంది రవి కథలో నయా సీన్ స్టార్ట్ అయింది.. పైరసీ, బెట్టింగ్ యాప్స్ చమక్‌తోటి కోట్లు సంపాదించి సైబర్ క్రైమ్ పోలీసోళ్లకు దొరికినోడు, ఇప్పుడు నాంపల్లి కోర్టు మెట్లెక్కాడు. పోలీసులు బ్యాంక్ ఖాతాలు ఫ్రీజ్ చేయడంతో రూ. 3 కోట్లు లాక్ అయిపోయి, ఇల్లు నడవడమే ముసీబత్ అయిపోయిందని పటిషన్ వేశాడు.

“జెబ్‌లో పైసల్ లేవు, బ్యాంక్ ఖాతాలు అన్‌ఫ్రీజ్ చేసి దిల్ ఖుష్ చేయండి” అని విజ్ఞప్తి చేశాడు. గతంలో విడాకుల పంచాయితీకి విదేశాల నుంచి సిటీకి వచ్చి జైలుపాలై, బెయిల్ మీద బయటికొచ్చిన ఈ విశాఖపట్నం కుర్రోడి పిటిషన్‌పై నాంపల్లి కోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందో చూడాలి..

## జీరో గ్రావిటీలో ఫుట్‌బాల్..ఐఎస్ఎస్ లో వ్యోమగాముల కిర్రాక్ హంగామా!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 16**




: స్పేస్‌లో నిత్యం బిజీగా ఉండే వ్యోమగాములు వీకెండ్‌లో ఎట్లా సేద తీరుతారో చూస్తే దిల్ ఖుష్ అవ్వాల్సిందే..అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లో వ్యోమగాములు ఫుట్‌బాల్ ఆడుకుంటూ చిల్ అవుతున్న ఒక అరుదైన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతోంది. మన భారతీయ సంతతి వ్యోమగామి అనిల్ మీనన్ ఈ కిర్రాక్ వీడియోను ట్విట్టర్ లో షేర్ చేశారు. “జీరో గ్రావిటీలో అందరినీ ఒకతాటిపైకి తెచ్చేందుకు, మైండ్ రిలాక్స్ చేసుకుని నెక్స్ట్ వీక్ కోసం ఎనర్జీ తెచ్చుకోవడానికి ఫుట్‌బాల్ మస్త్ దోస్తి చేస్తుంది” అని రాసుకొచ్చారు. గాల్లో తేలుతూ వ్యోమగాములు ఆడుతున్న ఈ హంగామా చూసి నెటిజన్ల మైండ్ బ్లాక్ అయిపోతోంది.. “సూపర్ కూల్ భాయ్, నేను కూడా అక్కడ ఉంటే జర దిల్ ఖుష్ అయ్యేది” అంటూ కామెంట్ల తోటి వీడియోను వైరల్ చేస్తున్నారు

## మడోన్నా సెబాస్టియన్ కిర్రాక్ లుక్.. మైండ్ బ్లాక్ పోజ్!


**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 16:**

మన మడోన్నా సెబాస్టియన్ కొత్త పిక్ చూస్తే దిల్ ఖుష్ అయిపోవాల్సిందే.. ఏం అట్రాక్షన్ గురూ.. చమక్‌తోటి కిర్రాక్ కాంతి జిమ్మేస్తోంది. ఎలాంటి హంగామా లేకుండానే నాచురల్ గాయబ్‌తోటి మత్తెక్కిస్తోంది. అమ్మడి వెచ్చని నవ్వు, ఆకర్షణీయమైన లుక్ చూస్తే సీదా దిల్ జిగేల్ అనాల్సిందే.. సిల్వర్ స్క్రీన్ మీద తన స్మైల్‌తోటి మ్యాజిక్ చేస్తూ, ఒక్కసారిగా పబ్లిక్ మైండ్ బ్లాక్ చేసేస్తోంది. ఏం చామ్‌రో బాస్.. చూసినోళ్లు అందరూ “మడోన్నా అన్ స్టాపబుల్ పోజ్, సాలిడ్ క్రేజ్” అని ఫిక్స్ అయిపోతున్నారు..



## యవ్వనం కోసం ముసల్దాని ఆశ.. బ్యూటీ పార్లర్ రూ.4 కోట్లకు నామం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 16:**



ముసలితనంలో కూడా యంగ్‌గా కనపడాలనే ఆశతోటి ఒక బామ్మ చేసిన పనికి వాళ్ల ఇంట్లోళ్ల మైండ్ బ్లాక్ అయిపోయింది.. చైనాలోని షాంఘైకి చెందిన ‘యూ’ అనే బామ్మ యోంగ్‌చీ బ్యూటీ పార్లర్‌కెళ్లి స్కిన్ టైటెనింగ్, థ్రెడ్ లిఫ్ట్స్, టాటూలు అని చెప్పి ఏకంగా రూ. 4 కోట్లు తగలేసింది..బిల్లు చూసి షాకైన కూతురు ఆరా తీస్తే దారుణమైన విషయాలు బయటికొచ్చాయి. అసలు చేయని ట్రీట్‌మెంట్లకు కూడా బిల్లులు వేసి నిలువునా దోచేశారు.. ఒక్క లిప్ టాటూకే రూ. 5.6 లక్షలు గుంజడమే కాకుండా, ‘హ్యాపీనెస్ చైర్’, ‘స్పేస్ క్యాప్సూల్స్’ అంటూ పేర్లు పెట్టి ఆఖరికి ఇంటి అద్దె కట్టడానికి కూడా చిల్లిగవ్వ మిగల్చకుండా జెబ్ ఖాళీ చేశారు.బామ్మ భయాన్ని ఆసరాగా చేసుకుని, బ్యూటీ క్లినిక్ వాళ్లు పక్కా స్కెచ్ వేసి డబ్బులన్నీ కాజేశారని కూతురు కన్నీళ్లు పెట్టుకుంటూ లబోదిబోమంటోంది..

## 80S ట్రెండ్ కిర్రాక్ దెబ్బ.. 45 ఏళ్లనాటి చోర్ సీన్ ఎండ్.!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 16:** సోషల్ మీడియాలో 80S ఏఐ ఫోటోల హంగామా నడుస్తుంటే.. ఓ పాత దొంగ కథ సీదా ఎండ్ అయిపోయింది..45 ఏళ్ల కిందట మధ్యప్రదేశ్ ఉజ్జయినిలోని జ్యువెలరీ షాప్‌లో గోల్డ్ చైన్ ఎత్తుకెళ్లిన ఒక తిక్కలోడు, పోలీసుల కన్నుగప్పి పేరు మార్చుకుని బిందాస్‌గా కాలం గడిపేసింది.అయితే 2026లో నడుస్తున్న 80ం ఏఐ ఫోటో ట్రెండ్ చూసి, తాను కూడా పాతకాలం లుక్‌లో ఎలా ఉంటానోనని ఏఐ పిక్ క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఆ పిక్ సీదా పాత షాప్ ఓనర్ కంట పడటంతో మైండ్ బ్లాక్ అయిపోయి, వెంటనే పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇచ్చాడు..పోలీసోళ్లు వచ్చి నజర్ పెట్టేసరికి, అమ్మడు చేసిన క్రైమ్ దిల్ సే అంగీకరించాల్సి వచ్చింది. సరదాగా పెట్టిన ఒకే ఒక్క ఏఐ పిక్‌తోటి, 45 ఏళ్లనాటి పంచాయితీ పక్కా క్లోజ్ అయిపోయింది..



ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396